## సర్వే సత్యనారాయణ నామినేషన్లు ఉపసంహరణ

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 29: మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ నియోజక వర్గం కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేసిన మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ సోమవారం తన నామినేషన్‌లను ఉపసంహరించుకున్నట్లు ఆయన తెలిపారు. మహేంద్రాహిల్స్‌లోని తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకు తాను ఎంపీ, ఎమ్మెల్యే నామినేషన్ పత్రాలను విత్‌డ్రా చేసుకున్నట్లు వెల్లడించారు.

## సర్దార్ పటేల్ కళాశాల వార్షికోత్సవాలు

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 29 : పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాల 'కాలేజ్ డే' ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పాలక మండలి కార్యదర్శి బి.సురేందర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎగ్జిబిషన్ సొసైటీ, ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో 1970లో ప్రారంభమైన ఈ కళాశాలకు ఎంతో ఘనమైన చరిత్ర కలిగి ఉన్నదని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు అనేక ఉన్నత పదవుల్లో స్థిరపడ్డారని ఆయన అన్నారు.మే 1న ఉదయం 11 గంటలకు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో 'కాలేజ్ డే' ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి ముఖ్య అతిథిగా, ఉస్మానియా పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ టీవీ.గోపాలచారి, కళాశాల పాలకమండలి అధ్యక్షుడు డాక్టర్ ఎస్.రాజేందర్‌లు గౌరవ అతిథులుగా హాజరవుతారని ఆయన తెలిపారు.

## బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 29 : మనువాద సిద్ధాంతాన్ని అనుసరించే బీజేపీని రాబోయే ఎన్నికల్లో ఓడించి, భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకోవాలని దళిత్ బహుజన్ ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు. ఈ మేరకు సికింద్రాబాద్‌లో సోమవారం భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమ కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందజేస్తు లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ప్రచారం చేస్తున్నామని వారు తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్‌ల స్ఫూర్తితో తాము ప్రజా చైతన్య కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు ముత్తు, కృష్ణవేణి, కల్యాణ్‌రామ్‌లు పాల్గొన్నారు.



## దానంకు మద్దతుగా ఇంటింటా ప్రచారం

సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా నిర్వహిస్తున్న ఇంటింటా ప్రచారానికి మంచి స్పందన వస్తోందని ఆ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమల్‌రాజ్, షేక్‌గౌస్, మణిమాల సహా కార్యకర్తలు పాల్గొన్నారు.- అమీర్‌పేట్

## రేపటి నుంచి బాలనందంలో వేసవి శిక్షణ శిబిరం

కాచిగూడ,ఏప్రిల్ 29: నగరంలోని చిన్నారుల కోసం నృత్యం, లలిత సంగీతం, చిత్రలేఖనం తదితర అంశాలలో నారాయణగూడలోని బాలనంద భవన్‌లో మే 1 నుంచి 31 వరకు ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు బాలనంద సంఘం అధ్యక్షురాలు జేవీ కామేశ్వరి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. చిన్నారులు సంస్కృతిక రంగాలలో రాణించడానికి కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు వివరాలకు కార్యాలయంలో 040-2756 1443, లేదా www.balan anda m. co.in అనే వెబ్‌సైట్‌లో వివరాలను పొందుపరచవచ్చని సూచించారు.

## రిజర్వేషన్ల ఎత్తివేతకు కుట్ర

కవాడిగూడ, ఏప్రిల్ 29: భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తున్నదని తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. బీజేపీ వైఖరిని నిరసిస్తూ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

**ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత**

## మంగళ హారతులతో స్వాగతం పలికిన బస్తీ మహిళలు

కంటోన్మెంట్/బొల్లారం,ఏప్రిల్ 29:కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో తన తండ్రి సాయన్న ఆశయాలకు అనుగుణంగా ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత అన్నారు.సోమవారం రెండో వార్డు పరిధిలోని కట్టమైసమ్మ,క్రిష్ణానగర్,సిల్వర్ కాంపౌండ్,105 గల్లీలో మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్‌తో కలిసి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ మేరకు పలు బస్తీలోని మహిళలు నివేదితకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. మురికి వాడలకు సాయన్న చేసిన సేవలను మరిచిపోలేమని గుర్తు చేసుకున్నారు.ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చిన నివేదితకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా నివేదిత మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.బీఆర్ఎస్ పార్టీ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డిని,ఉప ఎన్నికల్లో తనకు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలింపిచాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్,దేవుల పల్లి శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరిలో..**

కంటోన్మెంట్ ఏడో వార్డు పరిధిలోని లాల్‌బజార్ సెంట్రల్ బట్రీ బస్తీలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు మద్దతుగా ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బోర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను విస్మరించిందని,మహిళలకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్ కుమార్,శకుంతల, సురేష్,రాజిరెడ్డి, యశ్వంత్ కుమార్,సత్యనారాయణ గౌడ్, కురుమయ్య,సునీత పాల్గొన్నారు.



రెండో వార్డులో కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత,మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్



ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న బస్తీ మహిళలు



మిర్చీలు వేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత



ఏడో వార్డు పరిధిలోని సెంట్రల్ బట్రీ బస్తీలో కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న బోర్డు మాజీ సభ్యురాలు భాగ్య శ్రీ శ్యామ్ కుమార్



కాకాగూడలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేస్తున్న ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, పార్టీ నేతలు

**కాంగ్రెస్, బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా..**

# నివేదిత గెలుపు కాయం

**ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి**

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 29: కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు, డ్రామాలు చేసినా... కంటోన్మెంట్ గడ్డపై బీఆర్ఎస్ పార్టీ జెండాఎగరడం ఖాయమని కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం కంటోన్మెంట్ ఐదవ వార్డులోని కాకాగూడలో వార్డు అధ్యక్షుడు కిరణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావుల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి బీఆర్ఎస్ అభ్యర్థి జి. నివేదిత, ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ...కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నేడు కాంగ్రెస్ పాలనలో పథకాలన్నీ బంద్ అవుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే...ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి జి. నివేదిత మాట్లాడుతూ...పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాదగిరి, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి. నివేదిత

## క్రికెట్ పోటీలో 'గాంధీ వైద్య కళాశాల' విజయం

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 29: ఇంటర్ మెడికల్ కాలేజీ క్రికెట్ పోటీలలో గాంధీ వైద్య కళాశాల విద్యార్థుల జట్టు విజేతగా నిలిచింది. కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 27 వరకు హనుమకొండలోని కాకతీయ మెడికల్ కాలేజీ మైదానంలో జరిగిన 2వ ఇంటర్ మెడికల్ కాలేజీ క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించారు. మెడికల్, డెంటల్, హోమియో, ఫిజియో, యునాని, ఆయుష్‌కు చెందిన 63 వైద్య కళాశాలల నుంచి జట్లు పాల్గొన్నారు. అందులో భాగంగా సికింద్రాబాద్‌లోని గాంధీ వైద్య కళాశాలకు చెందిన విద్యార్థుల జట్టు విజేతగా నిలిచి ట్రోఫీ గెలుచుకున్నారు. జట్టులోని అరుణ్ రాథోడ్, కేతన్, కుశాల్, జయరామ్, అరుణ్, దినేశ్, మణిదీప్, కార్తీక్, లెనిన్, ధృవర్ధన్ రెడ్డి, వర్శిత్, దవల్‌వర్ధన్ రెడ్డి, వసంత్, సాత్విక్, దేవేందర్, ఉమాప్రసాద్‌లను గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రమేశ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రవీందర్ కుమార్, గాంధీ మెడికల్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎ.వేణులు అభినందించారు.



క్రికెట్ విజేతలను అభినందిస్తున్న గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్‌రెడ్డి

# బీజేపీకి భంగపాటు తప్పదు

- ఆరు గ్యారెంటీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్

అమీర్‌పేట్/అడ్డగుట్ట/బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 29 : సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలను విస్మరించిన బీజేపీకి ఈ ఎన్నికల్లో భంగపాటు తప్పదని సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో తప్పితే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సామాన్య ప్రజానీకం కనబడరని విమర్శించారు. సోమవారం ఉదయం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని సనత్‌నగర్ డివిజన్‌లో డీఎస్‌ఎంకాలనీ, అశోక్‌కాలనీ, ఎస్ఆర్టీ క్వార్టర్స్, 60 ఫీట్ రోడ్డు పరిసరా ప్రాంతాల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించిన పద్మారావుగౌడ్‌కు స్థానికులు బ్రహ్మరథం పట్టారు. ప్రజలను విస్మరించిన బీజేపీకి, తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్పబోతున్నారని పద్మారావుగౌడ్ ఈ సందర్భంగా అన్నారు. గత దశాబ్ద కాలంలో తెలంగాణ కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చెందిందని, ప్రత్యేకించి గ్రేటర్ హైదరాబాద్‌ను అప్పటి సీఎం కేసీఆర్, పురపాలక మంత్రి కేటీఆర్‌లు ప్రత్యేక ప్రణాళికలతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. సనత్‌నగర్‌లో తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేపట్టిన అభివృద్ధి పనులు ఎంతలా ఉన్నాయనే విషయాన్ని ఇక్కడి రోడ్లు, పార్కులు తెలియజేస్తున్నాయన్నారు. సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. తమ పాదయాత్రలో ప్రజల నుంచి ఊహించని స్పందన వ్యక్తమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, మేడె రాజీవ్‌సాగర్, కార్పొరేటర్ కొలను లక్ష్మీరెడ్డి నాయకులు కొలను బాల్‌రెడ్డి, ఖలీల్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.



డీఎస్‌ఎం కాలనీలో నిర్వహించిన ప్రచారంలో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**పద్మారావు గౌడ్‌కు పెరుగుతున్న ప్రజాదరణ**

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని, ఎంపీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ విజయం కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పద్మారావునగర్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్ గౌడ్ అన్నారు. పద్మారావునగర్‌లో పార్టీ నూతన ఎన్నికల కార్యాలయంలో ఆయన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. వారు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, నాయకులు ఏసూరి మహేశ్, పుశ్వంత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



యువకుడికి కరచాలం చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న పజ్జన్న

## అడ్డగుట్టలో పజ్జన్నకు మద్దతుగా..



బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుకు మద్దతుగా అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు శిల్ప, పార్టీశ్రేణులతో కలిసి డివిజన్‌లోని ఏ సెక్షన్, శాస్త్రీనగర్, ఇంద్రాలక్ష్మీ నగర్, వెంకట్‌నగర్ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రజా నాయకుడు, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే నేత పజ్జన్నను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై, పార్టీశ్రేణులపై ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాలకూర శ్రీనివాస్ గౌడ్, మహ్మద్, దాసరి శ్రీనివాస్, నర్సింగ్, గౌస్, అయోధ్య, రామస్వామి, రామప్పచారి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు







మెట్టుగూడ డివిజన్ హమాలీబస్తీలో పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీత

సనత్‌నగర్ డివిజన్‌లోని బీకేగూడలో ప్రచారం చేస్తున్న పద్మారావుగౌడ్, శ్రీనివాస్‌యాదవ్

## ఓయూలో మోదీ దిష్టిబొమ్మ దహనం



మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 29: రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో విద్యార్థి నాయకులు సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విధానాలను అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వెంకట్ నాయక్, వలిగొండ నరసింహ, ఈశ్వర్, అజయ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

**కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో**

## బీజేపీకి టీటీడీపీ మద్దతు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీపీ నేతలు

మారేడ్‌పల్లి:కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బీజేపీ అభ్యర్థి డాక్టర్ వంశ తిలక్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు టీటీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జే. నర్సింగ్‌రావు వెల్లడించారు. సోమవారం మహేంద్రాహిల్స్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీ పోటీ చేయకపోవడంతో పార్టీ ఆదేశాల మేరకు బీజేపీకి మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి డాక్టర్ వంశ తిలక్, టీడీపీ నాయకులు మధుసూదన్, డీఆర్. శ్రీనివాస్, అనురాధ పాల్గొన్నారు.


This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

**FORMAT C - 1**

(for candidate to publish in Newspaper, TV)

**Declaration about criminal cases**

(As per the judgement dated 25th September, 2018, of the Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **LAXMA REDDY RAGIDI H.No. 1-5-9/1, STREET No. 8, GREEN HILLS COLONY, HABSIGUDA, UPPAL, MEDCHAL-MALKAJGIRI DISTRICT, TELANGANA, PIN CODE-500007**

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI**

Name of the Constituency : **07-MALKAJGIRI PARLIAMENTARY CONSTITUENCY**

I, **LAXMA REDDY RAGIDI**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section (s) of Acts concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | Hon'ble XVII ACMM, Nampally Hydera-bad | Not yet Numbered | Pending | U/s. 324, 323, 504, 427, 506 of IPC Allegations of causing hurt, Provocation, Causing damage and loss, criminal intimidation etc., |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No | Name of Court & date(s) of order (s) | Description of offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| Not Applicable | | | |